విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, సెప్టెంబర్ 2024

విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం

- కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.జాన్సన్ బాబు, కె.శివారెడ్డిల డిమాండ్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు కళ్యాణ దుర్గం పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి టీ సర్కిల్ వరకు వేలాది మంది విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ జెండాలు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ టీ సర్కిల్ మార్కెట్ ప్లేస్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డిలు హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో ప్రతినిధుల సభ జరిగింది. ఈ సభకు ముందు ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభల సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పతాక ఆవిష్కరణ మాజీ రాష్ట్ర నాయకులు పి.నారాయణస్వామి గావించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డి ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నారాయణస్వామి, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం విద్యను పూర్తిగా కాషాయీ కరణకు మార్చే పద్ధతుల్లో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశం స్వతంత్ర సంగ్రామంలో పోరాడిన నాయకుల చరిత్రను తీసివేసి స్వాతంత్ర పోరాటంలో కనీసం పాల్గొనలేని వారి చరిత్రను పాఠ్యాంశాల్లోకి తీసుకురావడాన్ని తప్పుపట్టారు. దేశ వ్యాప్తంగా జాతీయ నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతు న్నాయని, వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మండిపడ్డారు. కలకత్తా రాష్ట్రంలో మెడికల్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసినా నేటి నిందితులపై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతనంగా మెడికల్ కళాశాల ఏర్పాటుకు విముఖత వ్యక్త పరిచిన రాష్ట్ర ప్రభుతం, ఎన్ఎంసికి లేఖ రాయడం పేద విద్యార్థులకు చదువుల దూరం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. మెడికల్ కళాశాల వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం జరిగిందని, దానిని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. పాతబడిన ప్రభుత్వ హాస్టల్లో భవనాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్న గురుకుల పాఠశాల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కరువు జిల్లాను దృష్టిలో పెట్టుకొని కేజీబీవీ గురుకులలో విద్యార్థుల సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలకు కళ్యాణదుర్గం మహాసభలు వేదిక అవుతుందన్నారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు విద్యార్థి లోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కులాయి స్వామి, జిల్లా కోశాధికారి హనుమంతు జిల్లా ఆఫీస్ బేరర్స్ సాయి స్వరూప, నరసింహ, వెంకట్ నాయక్, అంజి, వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధా, జ్యోతి, వెన్నెల, శైలు, మంజునాథ్, ఉమామహేష్, చందు, నవీన్, వినోద్, అరుణ్, రషీద్, పవన్, సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన కళ్యాణదుర్గం

జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన విద్యార్థులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఉద్యమాల పురిటిగడ్డ కళ్యాణదుర్గం ఎరుపెక్కింది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా నిర్మాణ మహాసభలు రెండు రోజులపాటు కళ్యాణ దుర్గంలోని ఎస్‌విజిఎం డిగ్రీ కళాశాల ఆవరణంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఏడు నియోజకవర్గాల నుంచి విద్యార్థి లోకం తరలివచ్చింది. మొదటిరోజు భారీ ర్యాలీ, బహిరంగ సభతో ముగిసిన కార్యక్రమాలు శుక్రవారం ప్రతినిధుల సభ నిర్వహించి భవిష్యత్తు పోరాటాలకు శ్రీకారం చుట్ట బోతున్నారన్నారు. విద్యారంగ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, పలు తీర్మానాలు చేస్తామని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకటించారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నారాయణస్వామి తొలి రోజు జండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించగా, మాజీ విద్యార్థి నాయకుడు గోపాల్ పలువురు సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని నాయకత్వానికి మార్గ నిర్దేశం చేశారు. కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ చౌదరి గతంలో అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల హాస్టల్‌లో హత్యకు గురైన విషయాన్ని గుర్తు చేస్తూ అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోకరిలకు అడ్డు చెప్పిన సందర్భంగా శ్రీనివాస్ చౌదరిని దుండగులు కిరాతకంగా చంపేశారు. దీంతో అతనికి నివాళి అర్పించారు.

రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బీజేపీ నేతలు, శివసేన నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ, శివసేనషిండే వర్గంనాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఏపీసీసీ సభ్యులు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీని చంపడానికే ఈ దుర్మార్గపు పార్టీలు కుట్ర చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పీసీసీ మెంబర్ తిమ్మప్ప, సీనియర్ నాయకులు మాలయ స్వామి, గోవిందప్ప వీరితోపాటు వందలాది మంది నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుత్తి / గుంత కల్: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీ జగదీష్ 67వ జన్మదిన వేడు కలు పాత గుంతకల్ హమాలీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనం తరం ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ అధ్యక్షులు సురేష్ అధ్యక్షతన వహించగా హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.మహేష్ కార్యదర్శి ఈశ్వరయ్య, మల్లయ్య, రామాంజినేయులు, చిదంబరం లింగన్న, శంకరప్ప, నబీ రమేష్ హమాలీలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు చర్చకు రాకుండానే ముగింపు

విశాలాంధ్ర- శింగనమల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీడీవో నిర్మల కుమారి హాజరయ్యారు. ఈ సమావే శానికి 19 మంది సర్పంచ్‌లు, 12 మంది ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీ, కోఆప్షన్, మొత్తం 33 మంది ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సి ఉండగా నలుగురు ఎంపీటీసీలు 6మంది సర్పంచ్‌లు ఒక కోఆప్షన్ మొత్తం11 మంది ప్రజా ప్రతినిధులు మాత్రమే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అధికారులు మాత్రం వారి వారి నివేదికలు చదువుతూ ప్రజా సమస్యలుపేరుకు పోయినను ,ప్రస్తావించే నాధుడే కరువ య్యారని, ఇట్లాంటి సభలలో ప్రజా సమస్యలు ప్రస్తావనకు తెచ్చి పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు సమావేశానికి దుమ్మా కొట్టడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

కిరాణా షాపుల్లో ప్రభుత్వ కోడిగుడ్లు అమ్మకం

విశాలాంధ్ర- శింగనమల: మండల కేంద్రంలో ప్రభుత్వ స్కూల్లల్లో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పిల్లలకు పంపిణీ చేయాల్సిన కోడిగుడ్లను శింగనమలలోని కిరాణా షాపుల్లో అమ్ముతున్నారు. ఈ కోడిగుడ్లు ఎక్కడి నుంచి వచ్చాయేమో గాని కోడిగుడ్ల మీద కలర్ ఉంది. ప్రభుత్వం నుండి సరఫరా చేసేటప్పుడు కలర్ వేసి పంపిణీ చేస్తారు. ఈ కోడిగుడ్లను శింగనమల కిరాణా షాపుల్లో అమ్ముతున్నట్లు సమాచారం విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందించేందుకు కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు. విద్యార్థుల నోటి మీద కొట్టి స్కూళ్లల్లో నుండి లేదా అంగన్వాడి సెంటర్ల నుండి కిరాణా షాపులకు అమ్ముకుంటున్నారనేది బట్టబయలైంది. మరి ఈ గుడ్లు అంగన్వాడి కేంద్రాల నుండి వచ్చినవా, లేదా స్కూల్లో నుండి వచ్చినవా, అధికారుల విచారణలు తేలాల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులువిచారణ జరిపి పిల్లల నోటి మీద కొట్టి సొమ్ము చేసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టీబీ డ్యామ్ గేట్లు మార్చడానికి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలి



విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: తుంగభద్ర డ్యామ్ 33 గేట్లు మార్చడానికి ఐఏబీ సమావేశం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి, హెచ్ఎల్‌సీ ఆధునీకరణ పనులు చేపట్టాలని గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన ఐఏబి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఏపి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.జాఫర్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ గేట్లన్నీ మార్చాల్సిందేనని సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ ఏకే బజాజ్ నేతృత్వంలోని కమిటీ బోర్డుకు స్పష్టం చేసిందన్నారు. ఏ డ్యాం గేట్లైనా 45 ఏళ్లు మాత్రమే సమర్థంగా పని చేస్తాయని అని అన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు 70 ఏళ్లుగా పని చేస్తున్నాయని, తుప్పు పట్టినప్పుడు దాన్ని తొలగించి రంగులు వేస్తూ ఉండడం వల్ల వాటి మందం తగ్గిందని బలహీనంగా మారాయన్నారు. 33 గేట్లు ఏర్పాటు చేయాలంటే రూ.264 కోట్లకు పైగా వ్యయం అవుతుందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు నీటి కేటాయింపులు, ఆయుకట్టు ఆధారంగా దామాషా పద్ధతులలో భరించాల్సి ఉందన్నారు.తుంగభద్ర బోర్డు కు స్పష్టం చేసిన ఏకే బజాజ్ కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొని వచ్చి తుంగభద్ర డ్యాం 33 గేట్లను మార్చి వాటి స్థానములో కొత్త గేట్లు అమర్చాలని సీపీఐ డిమాండు చేస్తుందన్నారు. తుంగభద్ర డ్యామ్ లో పుష్కలంగా నీరు ఉండడం వల్ల రైతులలో ఆశలు చిగురించాయన్నారు. హెచ్. ఎల్. సి ఆధునీకరణ పనులు పూర్తి చేస్తే 2600 క్యూసెక్కులు ఉన్న కాలువ సామర్థ్యాన్ని 4200 క్యూసెక్కులకు పెంచుకోవచ్చు కింద ఉన్న రైతులు వివిధ రకాల పంటలు సాగు చేయ దానికి సిద్ధంగా వున్నారు. జిల్లాలోని అన్ని చెరువులను నింపడానికి చర్యలు చేపట్టడం ద్వారా హెచ్ఎల్‌సి ఆయకట్టుతోపాటు అన్ని చెరువుల కింద రైతులు పంటలు పండించుకోవడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరడం జరిగిందన్నారు. అధ్వాన్నంగా వున్న కాలువలను మరమ్మ త్తులు చేపట్టి సాగునీరు సామర్థ్యాన్ని 6300 క్యూ సెక్కులకు వారు ప్రభుత్వంను డిమాండు చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ సంజీ వప్ప, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రమ ణయ్య, ఎన్.శ్రీరాములు, టి.నారాయణ స్వామి, సి.లింగమయ్య పాల్గొన్నారు.

వైద్యశాలకు రూ.5 కోట్ల వైద్య సామగ్రి వితరణ

విశాలాంధ్ర- అనంతపురం: కియా మోటార్స్ ఇండియా చేస్తున్న సేవా కార్యక్రమాలను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. అనంతపురం సూపర్ స్పెషాల్టీ వైద్యశాలకు పెనుకొండ వద్ద ఉన్న కియా సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ కింద రూ.5 కోట్లు విలువైన వైద్య సామగ్రిని వితరణగా అందజేసింది. ఈ వైద్య సామాగ్రి ప్రారంభంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు. కార్డియాలజీ విభాగానికి రూ.2.50 కోట్లు విలువైన ఐవీయూఎస్, ఎఫ్ఎఫ్ఆర్ యంత్రంతోపాటు రూ.2.50 కోట్లు విలువైన స్టంట్లు, యంత్రాలు, అనుబంధ పరికరా లను కియా సంస్థ ప్రతినిధులు అందజేశారు. వాటిని మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కియా ప్రతి నిధులను మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు సన్మానించారు. ఈసందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ కియా సంస్థ కార్పొరేట్ రెస్పాన్సిబులిటీ కింద ఇలాంటి సాయం చేయడం అభినంద నీయమన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కియా సంస్థ సూపర్ స్పెషాల్టీకి 5కోట్ల రూపాయలు విలువ చేసే మిషన్లు అందించడం సంతోషమన్నారు.

హెచ్ఎల్‌సీకి నీటిని విడుదల చేస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శింగనమల: అందరికంటే పది రోజులు ముందుగా హెచ్ఎల్‌సికి నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. మనకి దసరా పండుగ ముందుగా వచ్చి నట్టే 23వ తేదీ సోమవారం హెచ్ఎల్‌సికి నీటినివిడుదల చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతులెవరు ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని, పంటలు పూర్తిస్థాయిలో చేతికి వచ్చేంతవరకు 130 రోజులు నీటి సరఫరా ఉంటుందన్నారు. గతంలో వన్ అండ్ ఆఫ్ పద్ధతి ఉండేదని,ఇప్పుడలా ఉండదని, హెచ్ఎల్‌సికి నీటి సరఫరా ఒకే విధంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం కనీసం డ్యాం గేట్లుకి గ్రీస్ పెట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నెల రోజుల నుండి శింగనమల నియోజకవర్గ సీనియర్ నాయకులతో కలిసి పలుమార్లు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశామని, గురువారం ఐఎబి సమావేశం ఉమ్మడి జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

రోగులపాలిట యమభటులైన ఆర్ఎంపీలు

- ఇంజక్షన్ వేస్తే నేరుగా ఇక యమపురికే..

విశాలాంధ్ర-పామిడి: మండల పరిధిలోని ఎద్దులపల్లిలో వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందనట్లు సమాచారం. వివరాలు ఇలా వున్నాయి. ఎద్దులపల్లిలో ఆదినారాయణ (50)కు మంగళవారం తీవ్ర రక్తపోటు రావడంతో అదే గ్రామంలో క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపీ డాక్టర్ మల్లికార్జునను ఆశ్రయించారు. ఆయన హైపవర్ మందును ఇంజక్షన్ ద్వారా ఇవ్వడంతో రోగి కోమాలోకి వెళ్లాడు. దీంతో హుటాహుటిన పామిడి ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. అంతటితో కుటుంబీకులు లబోదిబోమంటున్నారు. మండల ప్రభుత్వ వైద్యాధికారి సుధాకర్ జిల్లా వైద్యాధికారి డిఎమ్ హెచ్ఒకు చర్యల నిమిత్తం కంప్లైంట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మృతునికి భార్య, ముగ్గురు, కుమారులు ఉన్నారు. వెలుగులోకి వచ్చిన మృతుల సంఖ్య కోకొల్లలు.. రానివి ఎన్నో అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఆర్ఎంపిలు మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మండల వ్యాప్తంగా ఆర్ఎంపిలు దాదాపుగా 38మంది వరకు ఉన్నారు. వీరికి ఏఅనుమతులు, పర్మిషన్లు ఎలాంటి సర్టిఫికేట్లులేవని అలాంటి వారిని ప్రభుత్వ అధికారులు ఎందుకు ఉపేక్షించుచున్నారని, ప్రాణాలు తీస్తున్న వారిపై చర్యలు గాని కేసులు గాని నమోదు నమోదు కావడంలేదంటే ఇటు జిల్లా ప్రభుత్వ వైద్యాధికారులకు, పోలీసు అధికారులకు వీరి సంపాదించిన దాట్లో వాటాలు అందుచున్నాయాని ప్రజలు విమర్శిస్తున్నారు. పోలీసులు వారి నిజాయితీని ఆధారాలు కోకొల్లలు వాటినిబట్టి కేసు నమోదు చేయవచ్చు కదాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ఎంపిలపై జిల్లా వైద్య రక్షణ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్ఎంపిలు సూదిమందులు ఇచ్చిన సెరెన్ బాటిల్స్ ఎక్కిచ్చినా నేమ్ బోర్డులో క్లినిక్, ఆసుపత్రి,డాక్టర్ అని వ్రాసినా కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారి సుధాకర్ వారంక్రితమే ఆర్ఎంపిల సమావేశంలో హెచ్చరించారు. ఆర్.ఎం.పి డాక్టర్ రాము సెలైన్ బాటిల్ ఎక్కిస్తూ ఇంజక్షన్లు వేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ప్రజల నుంచి విమర్శలు వెలివెత్తాయి. మెడికల్ ఆఫీసర్ మాట అయినా లెక్కచేయకుండా అర్హత లేకపోయినా శక్తికి మించిన వైద్యం చేయడంలో పామిడి ఆర్ఎంపిలకు వారికి వారే సాటని,ధనార్జన కోసం ప్రజల ప్రాణాలంటే లెక్కేలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకొనే నాధుడే లేరాని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉమ్మడి అనంత జిల్లాలో ప్రతి చెరువుకు నీరు ఇవ్వాలి

విశాలాంధ్ర-అనంతపురం: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గురు వారం కలెక్టరేట్లో సాగు నీటి సలహా మండలి సమావేశంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో వరుస కరువులతో ప్రతి సంవత్సరం పంటలు నష్టపోతున్నాయన్నారు. రైతులకు పెట్టుబడులు తిరిగి రాక అప్పులు ఊబిలో కూరు కుపోతూ అనేకమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒకపక్క వరదలు వచ్చి పంటలన్నీ నేలమట్టమవుతుంటే ఇక్కడ మాత్రం వర్షాలు లేక సాగు, తాగునీరుకి ఇబ్బందులు పడు తున్నారన్నారు. భూగర్భ జలాలు ఇంకిపోవడం వల్ల తాగునీరుకు సైతం ఇబ్బందులు పడుతూ ట్రాక్టర్ల ద్వారా నీరు అందిస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత ఎగువ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల తుంగభద్ర డ్యామ్‌లోను శ్రీశైలం డ్యామ్‌లోను పూర్తిస్థాయిలో నీరు ఉందన్నారు. హెచ్ఎల్‌సీ కెనాల్ ఆధునికరించి ఉంటే లేదా వరుస సమాంతర కాలువ ఉంటే మన జిల్లాకు ఎక్కువ నీరు తీసుకురావడానికి అవకాశం ఉండేది అన్నారు. ఇప్పటివరకు ప్రకటనలకే పరిమితమైంది కానీ, ఆచరణలో జరగపోవడం వల్ల మనం ఎక్కువ నీటిని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. హంద్రీనీవా కాలవ నుండి 10 వేల క్యూసెక్కులకు పెంచడం వల్ల శ్రీశైలం నుండి అధిక నీరు తీసుకోవడానికి అవకాశం ఉన్నా చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘము జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్య క్షులు టి.నారాయణస్వామి, బండి రామ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు లలితమ్మ, ఎం.రమేష్ కౌలు రైతు సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, రాప్తాడు నియోజకవర్గం నాయకులు రాకెట్ల రాము, రైతులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాలు పరిశీలన..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలో పురాతన దేవాలయాలను దేవాదాయ శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. దేవాదాయ శాఖ కర్నూలు అసిస్టెంట్ స్థపతి సుబ్రహ్మణ్యం, అనంతపురం, ఈవో బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ హరిత, టెక్నికల్ అసిస్టెంట్ మహేంద్ర పరిశీలించారు. మండలంలోని దర్గా హొన్నూరు గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం, సింగనహళ్లి గ్రామంలో వేదావతి హగరి నది ఒడ్డున వెలసిన శ్రీ సంగమేశ్వర స్వామి, ఉద్దేహాల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో పునర్మాణం కోసం పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్, సొల్లాపురం బాబు, మాజీ సర్పంచ్ కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

/// సంక్షిప్త సమాచారం ///

ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి సమస్యలు పని చేయాలని నూతన కమిషనర్ నాగరాజుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగరాజు గురువారం ఎమ్మెల్యే దగ్గుపాటిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరంలోని పలు సమస్యల గురించి చర్చించారు. నగరంలో ఎక్కడా పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల మీద ప్రతి రోజు పర్యవేక్షణ ఉండాలన్నారు.

పట్టు కేశవ పిళ్ళై హై స్కూల్ స్వచ్ఛత హీ కార్యక్రమం

విశాలాంధ్ర-గుత్తి: మునిసిపాలిటీ పరిధిలో గురువారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా పట్టణం గార్బేజ్ డంప్స్‌లను శుభ్రపరచడం చేశారు. గుత్తి కోట హై స్కూల్ యందు స్వచ్ఛతా హీ సేవా కారక్రమములో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యకరంగా ఉంటారని, అది మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ నెట్టికల్లు, బిల్లు కలెక్టర్ చంద్ర శేఖర్, కోట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబహాన్, ఉపాధ్యాయులు డి.నాగరాజు బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శాంత్రిభద్రతల విషయంలో రాజీ పడొద్దు

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ పరిధిలోని రాప్తాడు, అనంతపురం రూరల్, అత్మకూరు మండలాల్లో శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వర్తించాలని అనంతపురం రూరల్ నూతన డీఎస్పీ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు కార్యాలయంలో రూరల్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన టి.వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆమె క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన పరిణామాలు టీడీపీ నేతల్ని ఇబ్బందులు పెట్టిన తీరు గురించి ఎమ్మెల్యే ప్రస్తావించారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలే తమకు ముఖ్యమని, పార్టీలకతీతంగా పని చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం అందేలా చూడాలని డీఎస్పీకి సూచించారు.

గోర్ బంజారా హరియాలి తీజేర్ తేవార్ ఉత్సవాలుకు ఆహ్వానం

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామంలో ఈనెల 24, 25, 26 తేదీల్లో జరిగే గోర్ బంజారా హరియాలి తీజేర్ తేవార్ పండగ ఉత్సవాలును తిలకించడానికి రావాలని రాష్ట్ర మంత్రులు అయినా పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్‌తో పాటు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలను బంజారా సంఘం జాతీయ నాయకులు ఎస్‌కె కేశవ నాయక్, మహేష్ నాయక్ ఆహ్వానించారు. గురువారం స్వయంగా మంత్రులను ఎమ్మెల్యేలను వారు కలిసి ఆహ్వాన పత్రాలను అందజేశారు.

పంట నమోదుకు ఈ నెల 24 చివరి తేదీ

విశాలాంధ్ర-కూడేరు: పంటనమోదు, ఈకెవైసీ నమోదుకు ఈనెల 24 చివరితేది అని వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. కూడేరు మండలం నందు ఖరీఫ్ 2024 సీజన్‌లో ఈ -పంట నమోదు చేసుకున్న రైతులందరూ ఈ నెల 24 తేదీలోపు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తప్పని సరిగా ఈకెవైసీ చేసుకోవాలన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో జనాభా పెరిగిన నేపథ్యంలో అందుగుణంగా తాగునీరు సరఫరా చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో జరిగిన ఐఏబీ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, ఇతర శాసనసభ సభ్యులతో కలిసి నగరంలోని తాగునీటి సమస్య గురించి ప్రసావించారు. అర్బన్ నియోజకవర్గంతో పాటు నాలుగు పంచాయతీల పరిధిలో జనాభా పెరిగిందని, పీఏబీఆర్ నుంచి వస్తున్న నీటి కేటాయింపులను పెంచి తాగునీటి సమస్య లేకుండా చేయాలన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అండర్-14 ఖోఖో క్రీడాకారులకు రాప్తాడు గ్రామ వాసి పంపుకొండప్ప అవ్వ పంపు వన్నమ్మ జ్ఞాపకార్థం రూ.5 వేల విలువైన 15 మందికి గురువారం క్రీడా దుస్తులు వితరణ చేశారు. పాఠశాల పీడీలు రాజశేఖర్ రెడ్డి, ఎస్.కేశవమూర్తి, సీనియర్ క్రీడాకారులు చిత్రా ఆది, తరుణ్, చైతన్య, నగేష్ తదితరులు ఉన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దుస్తులు పంపిణీ చేసినందుకు హెచ్‌ఎం సాంబశివ హర్షం వ్యక్తం చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

పవర్ లూమ్స్ వారి నుండి చేనేత పరిశ్రమను కాపాడాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పవర్ రూమ్స్ వారి నుండి చేనేత పరిశ్రమని కాపాడాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నాయకులు ఆర్డీవో వెంకటశివ రామిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ మాట్లాడుతూ శ్రీ సత్య జిల్లా ధర్మవరంలో చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘించి, విచ్చలవిడిగా పవర్ లూమ్స్ లో పట్టు చీరలు తయారు చేస్తున్నారు అని, కానీ రిజర్వేషన్ చట్టాన్ని కాపాడాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి, చేనేత కార్మికుల కష్టానికి శాపంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పట్టణంలో చేనేత కార్మికులు గిట్టుబాటు ధరలు లేక, పెరిగిన ధరలతో కుటుంబాన్ని పోషించ లేక పురుగుల మందు త్రాగి ఉరి వేసుకుని, ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని, ఆత్మహత్యలన్నీ జౌళి శాఖ ఎన్ఫోర్స్ మెంట్ నిఘ వైఫల్యమే అని వారు మండిపడ్డారు. చట్ట విరుద్ధంగా కూడా పవర్ లూమ్స్‌లో పట్టు చీరలు నేస్తున్న విషయాన్ని బయటకు వస్తుందనే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల కార్మికులకు అక్కడ పని కల్పించారని తెలిపారు. ఇప్పటికైనా జెఆర్ సిల్క్ ప్రైవేట్ లిమిటెడ్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో వెంకట శివారెడ్డి విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ కమిటీ నాయకులు వెంకటస్వామి, రవికుమార్, రమణ, వెంకటస్వామి, ఆదినారాయణ, హరి, చెన్నంపల్లి శ్రీనివాసులు, చట్టా రవి, పాలగిరి శ్రీధర్, చట్ట గంగాధర, శ్రీనివాసులు, సురేష్, బాల రంగయ్య, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల ఆట కట్టించిన పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల రాష్ట్రస్థాయిలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు అధికం కావడం, పదుల సంఖ్యలో బాధితులు తమ సొమ్మును కోల్పోవడం జరుగుతుంది. ఇలాంటి సమయంలో ముంబై పోలీసులమంటూ ఓ వ్యక్తిని బెదిరించి అతని నుంచి రూ.33 లక్షల కాజేసిన సైబర్ నేరగాలని సత్యసాయి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ వివరాలను వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్పి రత్న వలు విషయాలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి చెందిన డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి అనే వ్యక్తికి ఈ నెల 18వ తేదీ గుర్తు తెలియని వ్యక్తులు ముంబై పోలీస్ లోగో ఉన్న ఫోన్ నెంబర్ నుండి వాట్సాప్ వీడియో కాల్ చేసి తాము పోలీసులము మాట్లాడుతున్నామని తెలియజేసి, నీపై మావద్ద కేసు రిజిస్టర్ అయిందని, నరేష్ గోయల్ అనే వ్యక్తి 500 కోట్ల రూపాయలు కెనరా బ్యాంకులో అప్పుగా తీసుకొని ఆ డబ్బులను నరేష్ గోయాల్ తన సంస్థకు వాడకుండా ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకొని ఎకౌంట్లో వేసిన డబ్బులకు కమిషన్ రూపంలో ఫిర్యాదుకు 20 లక్షల రూపాయలు వచ్చినట్లు, అతని యొక్క ఫేక్ డెబిట్ కార్డ్ ఫేక్ ఆధార్ కార్డ్ ఫేక్ బ్యాంక్ స్టేట్మెంట్లను చూపించి డాక్టరను నమ్మించడం జరిగిందన్నారు. ఈ కేసు నుంచి బయటపడాలంటే మీరు రూ.33 లక్షల రూపాయలు తాము చెప్పిన అకౌంట్లకు వేయాలని, వేయకపోతే మిమ్మల్ని మీ కుటుంబ సభ్యులను మీ ప్రాంతానికి వచ్చి అరెస్టు చేసి ముంబైకి తీసుకొని వెళ్తామని బెదిరించడం జరిగింది అని తెలిపారు. ఇంతలో డాక్టర్ వీరి మాటలకు భయపడి ఈ నెల 20వ తేదీ నా ఎస్బిఐ బ్యాంక్ నుండి రూ.20 లక్షల రూపాయలను ఆర్టిజిఎస్ ద్వారా వారు చెప్పిన బ్యాంకు ఖాతా అయిన మంగ మరదలా ఎంటర్ప్రైజెస్‌కు చెల్లించడం జరిగింది అన్నారు. పట్టణంలోని ఐడిఐబి బ్యాంకు నుండి రూ.13 లక్షలు మంగా మద్దల ఎంటర్ప్రైజెస్‌కు డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. డాక్టరు డబ్బులు చెల్లించిన తర్వాత సదరు విషయాన్ని విచారించుకోగా ఫిర్యాదుకు ఫోన్ కాల్ చేసినవారు ఫేక్ అని తేలడంతో తాను మోసపోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని ఈనెల 22వ తేదీన జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ తిమ్మారెడ్డి తన సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానంతో ఆరుగురు సైబర్ నేరగాలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వారు తెలిపారు.

అంకితభావంతో పని చేస్తేనే మంచి గుర్తింపు

విశాలాంధ్ర-రొళ్ల: విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసినప్పుడే ప్రజల నుంచి మన్ననలు పొందుతారని హిందూపురం పోస్టల్ సూపరింటెంట్ విజయ కుమార్ తెలిపారు. మండలంలోని దొడ్డేరి పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ మెన్‌గా పనిచేస్తున్న ఎల్.నాగరాజప్ప పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రొళ్ల పోస్ట్ ఆఫీస్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోస్ట్ మెన్ వృత్తి గౌరవ ప్రధానమైందని ఆవృత్తికే వన్నె తెచ్చేలా పని చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు ఎల్.నాగరాజప్ప జీవితం తన కుటుంబ సభ్యులతో కలిసి సాఫీగా జరగాలని, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని వారు ఆకాక్షించారు. పోస్ట్ మెన్ ఎల్.నాగరాజు దంపతులను తోటీ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ బాష, రొళ్ల పోస్ట్ మాస్టర్ పి.అరుణ, స్టైనర్ గిరీష్, పోస్టల్ సిబ్బంది, స్విపర్ గోపాల్ పాల్గొన్నారు.

/// సంక్షిప్త సమాచారం ///

చిల్లర దుకాణంలో చోరీ..

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కొడగారిగుట్ట గ్రామంలో నివాసం ఉంటున్న దేవరాజు మడకశిర నుండి రొళ్ల జాతీయ రహదారికి అనుకోని టీడీ పల్లి క్రాస్‌లో చిల్లర దుకాణం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దుకాణం పైకప్పు ఊడదీసి, అందులో చొరబడి రూ.20 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు దుకాణం యజమాని దేవరాజు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

విద్య మంచి ఉజ్వల భవిష్యత్తును ఇస్తుంది..

విశాలాంధ్ర-ధర్మవరం: మంచి క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇస్తుందని ప్రభుత్వ బాలుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశాన్ని వారు నిర్వ హించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థుల చదువు, తీరు తెన్నలు, ప్రవర్తన నియమావళి గురించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. చదువులో పట్టుదల శ్రద్ధ వహిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. ఈ కార్య క్రమంలో వంద మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎఫ్‌సీ డీలర్ల సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-రొద్దం: మండలంలోని 35 మంది డీలర్లు గురువారం సమావేశమై అందరూ చర్చించుకుని రొద్దం ఎఫ్‌సి డీలర్ పైగేరి సిద్ధన్నను మండల డీలర్ల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డీలర్లు అందరూ వారి సమస్యలను తెలియజేస్తూ ఎండియు లాగిన్లను తీసివేసి డీలర్లకు అథెంటిక్స్ ఇవ్వాలని, బియ్యం పంపిణీ చేసే తేదీలో అన్ని షాపులకు ఒకేసారి లాగిన్లు ఇవ్వాలన్నారు. బియ్యం స్టాక్ పాయింట్ నుండి బియ్యం తూకాలు తక్కువ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ సమావేశంలో తీర్మానించడం జరిగింది.

ఉత్సాహంగా స్కూల్ ఆటల పోటీలు..

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు ఆట పోటీల సెలక్షన్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల బాలికలు పాల్గొన్న ఈ పోటీల్లో యోగా, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్, చెస్, వాలీబాల్, అథ్లెటిక్స్ నందు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో పోటీలు నిర్వహించి సెలెక్షన్స్ జరిపారు. ఈ పోటీలు ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప ప్రారంభించగా వ్యాయామ ఉపాధ్యాయులు సాయికృష్ణ, అజారుద్దీన్, కొండప్ప, ఓం ప్రకాష్ రెడ్డి, విజయకుమారి, బాలు, విఘ్నేష్, గౌరీ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

విశాలాంధ్ర-బుక్కపట్నం: టీడీపీది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 10 కేజీల విత్తన కిట్ లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ స్వయం ప్రభ, వ్యవసాయ సతీష్ బాబుమండల కన్వీనర్ మలిరెడ్డి, జన సేన నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, నాయకులు మాజీ సర్పంచ్ సాకే యశోద, గంగాధర్, వెంకట రాముడు, లవ్యణ్య గౌడ్,బాలు, మంజు, సుధీర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు చేయూత..

విశాలాంధ్ర-గోరంట్ల: మండల పరిధిలోని పాలసముద్రం పంచాయతీ పరిధిలో టీడీపీ కుటుంబ సభ్యుడు రవీంద్ర నాయక్ పొప్పనపల్లి తాండా వాసి గత కొన్ని రోజుల క్రితం పాలసముద్రం హైవే ప్రక్కన గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఇంటి వద్దనే ఉండి చికిత్స పొందుతున్న కుటుంబానికి ఎమ్మెల్యే బీకే పార్థసారథి, బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితల ఆదేశాల మేరకురూ.10 ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన శివశంకర్ నాయక్ నెల రోజుల క్రితం గుమ్మయ్య గారిపల్లి వద్ద బైక్ అదుపుతప్పి పద్దారు. దీంతో అతన్ని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో బెల్లాల చెరువుచంద్ర (టీడీపీ రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్)మనోహర్, జయచంద్ర రెడ్డి, గంగాధర్, ఇర్షాద్ పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా ఉలువలు పంపిణీ..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని ఖరీఫ్ 2024 సీజన్‌లో భూమిని దుక్కి దున్ని వదిలేసిన బీడు భూములకు ప్రత్యామ్నాయ పంటగా రైతులకు 80 శాతం రాయితీతో ప్రభుత్వం ఉలువలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకున్న రైతులందరికీ కూడా ఉలువలు పంపిణీ చేయడం జరిగిందని, మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంకల్లు, మండలపల్లి సంధ్యారాణి, ఉమా, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-తనకల్లు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2023 2024 చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ, ప్రజా వేదిక కార్యక్రమము గురువారం నిర్వహించారు. ఈ ప్రజావేది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడి విజయేంద్ర ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ మండలంలో 2023 2024 ఆర్థిక సంవత్సరంలో 358 ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వైవి కౌసల్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్ బాబు, డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణారెడ్డి, సాట్ డైరెక్టర్ కోనయ్య, ఎస్ ఆర్ పి తిరుమలేష్, శివారెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరమణ, ఏపీవో మరియమ్మ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఉచితంగా సేవలు అందిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్లోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో పలు రకాలుగా వివిధ సేవలను అందిస్తూ పేద ప్రజలకు విశేష సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగానే ఆలయ కమిటీ అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, డైరెక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పట్టణంలో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని ఓ రెండు రోజులు పెట్టుకునేందుకు ఫ్రీజర్ బాక్స్ అవసరం ఎంతో ఉందని, ఈ ఫ్రీజర్ బాక్స్ కొరకు పేదలు తమ కుటుంబంలో మరణిస్తే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని షిరిడి సాయిబాబా కమిటీ వారు గుర్తించి, బాబా గుడిలో మూడు ఫ్రీజర్ బాక్సులను సిద్ధం చేశామన్నారు. ఈ ఫ్రీజర్ బాక్సును ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కేవలం రవాణా ఖర్చు మాత్రమే సంబంధిత వ్యక్తి పెట్టుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏ కుటుంబంలోనైనా వ్యక్తి చనిపోతే ఫ్రీజర్ బాక్స్ కొరకు 9985265364, 9493435310 సంప్రదించాలని తెలిపారు.

సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాలో ప్రజలందరూ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించుకొని నియంత్రించే దిశగా అడుగు పెట్టాలని జిల్లా ఎస్పీ రత్నా తెలిపారు. పట్టణంలోని కాలేజీ సర్కిల్ నుండి సాయి నగర్ లోని సాయిబాబా కళ్యాణ మండపం వరకు పట్టణంలోని జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 1000 మందికి పైగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఎస్పీ రత్న జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రజలందరికీ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. తదుపరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సులు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువగా జరుగుతున్న వివిధ రకాల సైబర్ క్రైమ్ నేరాలను గమనిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు, డిఎస్‌పి శ్రీనివాసులు, జిల్లాలోని సైబర్ క్రైమ్ సిఐ అండ్ ఎస్సై, వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, రెండో పట్టణ సిఐ రెడ్డప్ప, సబ్ డివిజన్ లో ఉండు ఎస్ఐలు, సిఐలు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు అన్నారు. గురువారం సాయంత్రం అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు మూసేసి పేదల కడుపు కొట్టారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకునే ప్రభుత్వమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు మూడు పూటల ఆహారం పెట్టడం జరుగుతుందని ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కేజీబీవీ పాఠశాలలోవైద్య పరీక్షలు

విశాలాంధ్ర - అగళి: స్థానిక కస్తూరి బా గాంధీ పాఠశాలలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సీహెచ్ఎన్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలువాటి పై రక్తహీనతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పిల్లలకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ పిహెచ్ఎన్ లక్ష్మీదేవి, ఎంఎల్ హెచ్పి శిరీష, ఆరోగ్య కార్యకర్తలు, గంగిరెడ్డి, ఆశా వర్కర్లు మహాలక్ష్మి పుష్ప, లక్ష్మి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పథకం అమలు పేరుతో ఆర్భాటాలు, ర్యాలీలకే పరిమితమా : సీపీఐ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: స్వచ్ఛభారత్ మిషన్ పథకం అమలులో భాగంగా ఆర్భాటాలు, ర్యాలీలు చేయడమేనా, పారిశుద్ధ కార్మికుల జీతాల పెంపుతోపాటు వారి ఉద్యోగ భద్రత గురించి ఆలోచించరా అని సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు గురువారం ఓ ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలను సూటిగా ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్ట్రం లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గత నాలుగు రోజులుగా స్వచ్ఛభారత్ కార్యక్రమం పేరుతో ఎక్కడ చూసినా ర్యాలీలు, ప్రభుత్వాధికారులచే సమావేశాలు, అవగా హన సదస్సులు, విద్యార్థులచే మానవహారాలు తదితర కార్యక్రమాల పేరుతో పబ్లిసిటీ కోసం కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నారే కానీ, స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహణలో క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల జీతాల పెంపుదలతో పాటు వారి ఉద్యోగ భద్రత గురించి పట్టించుకోకపోవడం దారుణమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. మండలంలో పంచాయతీ కార్మికులతో పాటు స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద సుమారు 30 మంది కార్మికులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి ప్రారంభం నుంచి నేటి వరకు రూ.5 వేల నుంచి రూ.6వేలు మాత్రమే జీతాలు ఇస్తున్నారని, అరకొర జీతాలు ఎటు సరిపోకపోవడంతో కార్మి కులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు తమ జీతాలు పెంచాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏళ్ల తరబడి ప్రభుత్వాలకు మొరపెట్టుకుంటున్నా కనీస ప్రయో జనం లేకుండా పోతుందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికుల హీనస్థితిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే వారికి కనీస వేతనం రూ.15 వేలు చెల్లించేలా చర్యలు తీసుకో వాల న్నారు. శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, అన్ని సౌకర్యాలు వర్తింప చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిన్నారు. లేని పక్షంలో పారిశుద్ధ కార్మికులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వానికి తెలిపారు.

విలువలుతో బోధిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: విలువలతో బోధిస్తాం, సంస్కారవంతులుగా తీర్చిదిద్దుతాం అని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువులకు, విద్యార్థి దశలోనే తెలుసుకొని ఆచరించదగిన విషయాలు మీ సొంతమటలలో తెలపండి అనే అంశం మీద వ్యాసరచన పోటీలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రథమ బహుమతి శిరీష బాయి, ద్వితీయ బహుమతి రమానా ఫిరదోస్, తృతీయ బహుమతి హరిణి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత రెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్ మొమెంటో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు పెద్దన్న, మానవతా సంస్థ ఛైర్మెన్ తల్లం నారాయణ మూర్తి, అధ్యక్షులు చిన్నప్ప, ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, కార్యదర్శి మంజునాథ్, ఉపకార్యదర్శి రామకృష్ణ, అకాడమిక డైరెక్టర్స్ రామకృష్ణ, సాయిప్రసాద్ డైరెక్టర్లు మనోహర్ గుప్తా, జగ్గా నాగరాజు, సభ్యులు నాగభూషణం, హరినాథ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో తేరు బజారులోని ఆర్య వైశ్య కొత్త సత్రములో యువర్స్ ఫౌండేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు, పాదముల స్పర్శ పరీక్షల శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం పట్ట ణంలో తేరు బజారులో ఆర్య వైశ్య కొత్త సత్రములో యువర్స్ ఫౌండేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు, పాదముల స్పర్శ పరీక్షల శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరామ్, కోశాధికారి బండి నాగేంద్ర, పిఆర్వో రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్ తెలిపారు. 150 మందికి వైద్య చికిత్సలను అందజేసి, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్ బాష, గర్రె రమేష్ బాబు, బండ్లపల్లి రంగనాథ్, ఓవి ప్రసాద్, పోలా ప్రభాకర్, వంకదారి మోహన్, జయంతి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులను పాటించి దిగుబడి పొందండి

విశాలాంధ్ర - అగళి: రాగి పంట సాగులో రైతులు తక్కువ ఖర్చుతో యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడి పొందాలని జేడి కార్యాలయం నుండి ఎడిఎ సనా వుల్లా, ఎఓలు అబ్దుల్ ఆలీ శేఖర్ నాయక్‌లు సూచించారు. మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని తోనసన పల్లి, గ్రామంలో రాగి పంట సాగుపై పొలంబడి కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మరియు ఏడిఏ సనావుల్లా, ఏవో అబ్దుల్ ఆలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు రాగి పంట సాగుపై దృష్టి సారించాలని, యాజమాన్య పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చు అని సూచనలు సలహాలు అందించారు.

యోగా క్రీడాకారులకు సర్టిఫికేట్లు ప్రధానం

విశాలాంధ్ర-కదిరి: కదిరి రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల క్రీడాకారులకు ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ గురు వారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని భీమిలీలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తమ పాఠశాలలో 10వ, 8వ, 7వ తరగతి చదువుతున్న శ్రీజా రెడ్డి, దీక్షిత, శైలజ, వినూత్న, లహరి,రేవంత్ రాయల్,కార్తీక్ నాయుడు,యువరాజ్,చరణ్ నాయక్ లు పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు. వీరిలో ఇరువురు క్రీడాకారులు హిమాచల్ ప్రదేశ్ లోని ఊనాలో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. క్రీడలు శారీరకంగా, మానసికంగా దృఢత్వం పెంచుతాయని చెప్పారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసన్న కుమార్‌కు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌కే డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని ఏఎన్‌కె డిగ్రీ, ఎస్‌పిపిఎస్ కళాశాలలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం డీఆర్‌పి రమేష్ యాదవ్, మాట్లాడుతూ హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించిన సమాచారాన్ని అందించారు. డీఆర్పీ రమేష్ యాదవ్, జోనల్ సూపర్వైజర్ వెంకట్, కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, లెక్చరర్స్ నరసింహప్ప, రమేష్,రామాంజినేయులు, ఎన్ఎస్ఎస్, పీఓ బాబు, జయప్రకాష్, కళావతి, లింక్ వర్కర్స్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలు ఆకలి తీర్చడానికే డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజల ఆకలి తీర్చడానికే డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్‌ని ప్రారంభించడం జరిగిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల అన్న క్యాంటీన్, ఎల్పీ సర్కిల్లో గల అన్నా క్యాంటీన్ రెండింటిని వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ పరిటాల శ్రీరామ్ చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మూతబడిన ఈ అన్నా క్యాంటీన్ తిరిగి పునః ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని, పేద ప్రజలకు ఇది ఒక వరంలాగా మారిందని తెలిపారు. కేవలం రూ.5లకే టిఫిన్ రెండు పూటలా భోజనాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఉదయము, మధ్యాహ్నము, రాత్రి సమయాలలో ఈ అవకాశముంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీని నిలబెట్టుకోవడం జరిగిందని, ఈ అన్నా క్యాంటీన్‌కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డొక్కా సీతమ్మ అన్న నామకరణం చేయడం శుభ పరిణామం అని తెలిపారు. బిజెపి నాయకులు హరీష్, జింక రామాంజనేయులు, జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, అంబటి సతీష్, టిడిపి నాయకులు పరిసే సుధాకర్, జగ్గు షాకే ఓబులేసు, మద్దిలేటి, కమతం కాటమయ్య, బండి వెంకటేశులు, సంధ రాఘవ, జనసేన నాయకులు రాజారెడ్డి బెస్త శ్రీనివాసులు తోపాటు అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

ఎమ్మెల్యేపై తప్పుడు రాతలు మానుకోండి





విశాలాంధ్ర-రొళ్ల: సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై ఓ దిన పత్రికలో రాసిన తప్పుడు రాతలు మానుకోవాలని మండల టీడీపీ అధ్యక్షుడు దాసిరెడ్డి, కుంచిటిగా ఒక్కలిగా సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ సమన్వయకర్త ఈరలకప్ప బుధవారం ఓ పత్రికలో అవాస్తవ ప్రకటన చేయడం ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న గురుకుల పాఠశాల 75 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఘనత స్థానిక ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మడకశిరాకు త్వరగా రైల్వే నిర్మాణం పనులు త్వరగతిన జరగాలని, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ మంత్రులు హెచ్.డి కుమార స్వామిని కలిసి మడకశిర నియోజకవర్గంలో పరిశ్రమల కోసం 1600 ఎకరాలు భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేయవలసిందిగా చర్చించి కోరారు. నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో మంచినీటి సౌకర్యంపై ప్రత్యేకంగా స్పందించి ఏ గ్రామాలైన తాగునీటి లేకపోతే 24 గంటల్లోనే బోర్లు తవ్వించి నీటి సరఫరా చేసిన ఘనత ఎమ్మెల్యేకి దక్కుతుందని ఆయన తెలిపారు. నిరంతరం మడకశిర అభివృద్ధి కోసమే పాటుపడుతున్న ఎమ్మెల్యేని చూసి ఓర్వలేకనే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

ట్రెండ్‌కు తగ్గట్టు శిక్షణ

విశాలాంధ్ర-పెనుకొండ: చేనేత కార్మికులకు ట్రెండ్‌కు తగ్గట్టు శిక్షణిచ్చి, చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గురువారం ఆమె మంగళగిరి ఆటోనగర్‌లో ఉన్న వీవర్ శాలను సందర్శించారు. మగ్గాలు ఏర్పాటు, స్టోర్ రూమ్, క్వాలిటీ కంట్రోల్ రూమ్, సేల్స్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. 20 స్టాండ్ లూమ్స్, జాక్ మిషన్ల పనితీరును తిలకించారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్ శాల ఎంతో మందికి శిక్షణివ్వడంతో పాటు స్వయం ఉపాధి కల్పిస్తోందన్నారు. వందలాది కుటుంబాలు వీవర్ శాల ద్వారా ఉపాధి పొందుతున్నాయన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలతో పాటు హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. అన్ని విధాలా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, మంగళగిరి టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 20, సెప్టెంబర్ 2024

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారులు వీరన్న, మల్లికార్జున అన్నారు. మండలంలోని గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గురువారం ప్రధానోపాధ్యాయుడు రాజ సూర్యుడు ఆధ్వర్యంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. బాల, బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో, బ్యాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, పరుగు పందెం తదిత రపోటీలు నిర్వహించారు. కబడ్డీ కోకో పరుగు పందెం పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే నియోజకవర్గస్థాయి పోటీ లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడ కోఆర్డినేటర్ బోగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు హలీమా, కృష్ణ, జనార్ధన్, శివ, బొజ్జప్ప, మహమ్మద్ పీరా, రాజేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పని చేయాలి

విశాలాంధ్ర- అనంతపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి, ప్రతి చెరువుకు నీరు ఇవ్వాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ఇందుకోసం అధికారులు బాధ్యతగా, జవాబు దారీతనంతో పని చేయాలని అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, ఐఏబి చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ , మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు, అనంత పురం అర్బన్ ఎమ్మె ల్యే దగ్గుపాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలని, హెచ్ఎల్సి కెనాల్ చుట్టూ తిరగాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామ కృష్ణారెడ్డి, ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ కె.నాగరాజు, కన్వీనర్, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశేనాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవోలు వసంత బాబు, రాణి సుస్మిత, శ్రీనివాసులు రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న స్వర్ణలత, శ్రీ రాజేష్‌కి గురువారం వజ్రకరూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల శాఖ విద్యాశాఖ అధికారులు ఎర్రి స్వామి, తిమ్మప్ప గ్రామ సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ స్వర్ణలత, రాజేష్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు. ఇలాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకో వాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేటీ రంగ ప్రసాద్, కసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జి. నాగేంద్రప్ప, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొనకొండ్ల హెచ్ఎం వేణుగోపాల్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శాంతప్ప ఉపాధ్యాయసంఘ నేతలు ధనుంజయ, రామప్ప, ఇమామ్, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

మరవకొమ్మన సిక్స్‌వేలో ఫ్లైఓవర్ నిర్మించాలి

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ శింగనమలకు రోడ్డు మార్గం లేకపోవడం శోచనీయమని, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు దంపెట్ల శివ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శింగనమల నుండి అనంతపురం వెళ్లాలంటే శివపురం పెద్దమ్మ గుడి సమీపానికెళ్లి ఒక కిలోమీటర్ వెనక్కి పోయి యూటర్న్ తీసుకుని హైవేలో కలవాల్సి ఉంటుంది. మరవకొమ్మన సిక్స్ వేలో కలిసే చోట ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని, బ్రిడ్జి లేనందువల్ల యూటర్న్ తీసుకునే సమయంలో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రానికి అధికారులు ప్రజా ప్రతినిధులు అనేకమంది ఈ రహదారి గుండా రావాల్సిందేనని, ఫ్లై ఓవర్ నిర్మించాలన్న సంగతి వారు కూడా మరిచినట్లు న్నారని, తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మరువ కొమ్మలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది చేత మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు లతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరి చేరవన్నారు. రోడ్ల మీద ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, ఇషాక్, అనిల్ కుమార్ రెడ్డి, బాలాంజినేయులు, సంపంగి రామంజినేయులు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, వైసీపీ నాయకులు కుల్లాయస్వామి, గంగాదర్, ఏసీపీ హరి ప్రసాద్, ఈఈ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ

విశాలాంధ్ర-శెట్టూరు: నెహ్రూ యువ కేంద్రం సంఘటన్ ఆధ్వర్యంలో మండలం పరిధిలో కంబాలపల్లి గ్రామంలో గురువారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం జాతీయ కార్యకర్త శ్రీధర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవ ఈ కార్యక్రమం లో భాగంగా ప్రతిరోజు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించడం, పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, మన చుట్టూ ఉన్న వాతావరణంలో శుభ్రంగా ఉంచుకోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమం పైన విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కూడా పాలుపంచుకొని విజయవంతం చేయాలని సూచించారు. మాజీ ఎంపీపీ, చిత్తప్ప లక్ష్మణ్, వెంకటేష్ పంచాయితీ సెక్రటరీ భంశంకర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హెచ్‌పీ రాజేశ్వరి, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రాధాక్రిష్ణ కార్తీక్, హరికృష్ణ పాల్గొన్నారు.

సాగు, తాగునీరు ఇవ్వండి

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గానికి హెచ్చెల్సీ, హంద్రీనీవా నుంచి వీలైనంత ఎక్కువ సాగు నీరు అందించాలని జిల్లా కలెక్టర్, ఐఏబీ ఛైర్మన్ వినోద్ కుమార్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశానికి ఆమె అనివార్యకారణాల వలన గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆమె ఐఏబీ ఛైర్మన్‌కు లేఖ ద్వారా నియోజకవర్గంలో నెల కొన్న తాగు, సాగునీటి సమస్యల్ని విన్నవించారు. పీఏబీఆర్, హంద్రీ నీవా మీద ఆధారపడి మాత్రమే రాప్తాడు నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందుతోందన్నారు. కానీ పిఏబీఆర్ కుడి కాలువ నుంచి గత కొన్నేళ్లుగా మాకు రావాల్సిన నీరు రాకపోవడంతో చాలా మంది రైతులు నష్టపోయారన్నారు. ఈ సారైనా కేటాయింపులు చేసిన విధంగా నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పీఏబీఆర్ నుంచి శ్రీ సత్యసాయి తాగునీటి పథకం కింద చాలా గ్రామాలకు నీరు సరిగా అందడంలేదని, ఈ పథకాల నిర్వహణలోని లోపాలు, ఇటీవల కార్మికులు తరచూ సమ్మెలకు వెళ్లడం వలన నీటి సరఫరా ఆగిపోవడం వల్ల తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు నిరంతరం విధుల్లో ఉండేలా వారి సమస్యలు తీర్చాలని కోరారు. నియోజకవర్గానికి పీఏబీఆర్ నుంచి ప్రతి ఏటా ఇచ్చే నీటి కంటే అవసరం మేరకు అదనంగా నీరు ఇవ్వాలని కోరారు. హంద్రీనీవా ద్వారా గత ఐదేళ్లుగా చెరువులకు నీళ్లు అందక, చెరువులు నిండక రైతులు ఇబ్బందులు పడ్డారని.. ఈసారి రాప్తాడు నియోజక వర్గంలో వీలున్న చెరువులన్నింటికీ నీరు ఇవ్వాలన్నారు. కాలువల నిర్వహణపై అధికారులు ఒకసారి పరిశీలించాలని విన్నవించారు.

పంట పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు ఇచ్చిన వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలం ఇంద్రావతి గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశెనగ పొలాలను మండల వ్యవసాయ అధికారి శుభకర్ గురువారం సందర్శించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ వేసిన రైతులు 45 నుంచి 50 రోజులు మధ్యలో జిప్సం 200 కేజీలు ఒక ఎకరానికి చల్లుకుంటే కాయ బరువుతో దిగుబడి పెరుగుతుందని సూచించారు. ఆకుల మీద మచ్చలు ఉంటే హెక్సా కొనజోల్ ద్రావణాన్ని రెండు ఎంఎల్ లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలని, తద్వారా ఆకు ఆరోగ్యంగా ఉండి దిగుబడి మీద ప్రభావం చూపిస్తుందని సూచించారు. మండల వ్యాప్తంగా 7800 మంది రైతులు పంట నమోదు చేసుకున్నారని, అందులో కేవలం 5300 మంది రైతులు మాత్రమే ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారు. ఇంకా మండల వ్యాప్తంగా 2600 మంది రైతులు ఈ కేవైసీ చేసుకోలేదని గడువు కేవలం మూడు రోజులు మాత్రమే ఉందని, తక్షణమే రైతులు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి భారీ స్పందన

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మార్క్ సూపర్ స్పెసలిటీ గుండె అస్పత్రి వారి సహకారంతో అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో గురువారం బొమ్మనహాల్ లోని తుంగభద్ర మండల సమాఖ్య వెలుగు కార్యాలయం నందు నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఉచిత గుండె వైద్య శిబిరానికి మండలం లోని వివిధ గ్రామాలనుండి 145 మంది ఉచిత గుండె పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో ఉచిత గుండె పరీక్షలు చేయించుకోగ 30 మంది గుండె సమస్యలు తో బాధ పడుతున్నట్లు వైద్యాధికారి నాగరాజు తెలిపారు. వీరికి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా సర్జరీ చేయడం జరుగుతుందని డాక్టర్ నాగరాజు తెలియజేశారు. అంబేద్కర్ సేన వారి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజానీకానికి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మండల తహసీల్దార్ సి.మునివేలు, ఈఓఆర్‌డి దాస్, వైద్యులునాగరాజు, రాఘవేంద్ర, ఈసిజి టెక్నీషియన్ భాగ్యలక్ష్మి, 2డి ఎకో టెస్టింగ్ నేత్ర, నర్స్ సురేఖ, మహేష్, అంబేద్కర్ సేన నాయకులు బి.సాకే రమేష్, ఉలికేరి నాగార్జున, కేసి పవన్ కుమార్, సి.విశ్వనాత్, దివాకర్, ఉంతకల్లు ఎర్రిస్వామి, గంగాధర్, ఉలేప్ప,ఉమేష్, జైరాం, తిప్పేస్వామి, రాజశేఖర్, విజయ్ పాల్గొన్నారు.

జాతీయ కుష్టు నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్యారడైజ్ హై స్కూల్‌లో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు లెప్రసీ పైన గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారా మెడికల్ అధికారి రామచంద్ర మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించ వచ్చన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షలు చేశారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్ర సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, మరియమ్మ, ఆశా కార్యకర్తలు సారమ్మ, సరోజమ్మ, ప్యారడైజ్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టిక మాసోత్సవాలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంపాత సీపీఐ కాలనీలోని ఈద్గా వీధి అంగనవాడి సెంటర్ లో గురువారం అంగన్వాడీ కార్యకర్త డి.గౌసియా ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ సీడీపీవో ఢిల్లీశ్వరి, సూపర్వైజర్ నాగేశ్వరి హాజరయ్యారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఢిల్లీశ్వరి విద్యార్థులు, గర్భవతులతో మాట్లాడుతూ విద్యా ర్థులకు, గర్భవతులకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఆహారం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే ఆహారం తీసుకోవాలని సూచించారు. మనం రోజు తీసుకునే ఆహారంలో ఆకుకూరలు కాయగూరలు కచ్చితంగా తీసుకోవాలన్నారు. అనంతరం గర్భవతులకు సీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఓ ఢిల్లీశ్వరి, సూపర్వైజర్ నాగేశ్వరి, అంగన్వాడీ కార్యకర్త డి.గౌసియా, ఆశ వర్కర్ పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు.

22న ఉచిత మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని శ్రీ వాసవి మహల్ నందు ఈనెల 22న ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎన్.బలరాం గుప్తా తెలిపారు. తల్లి దండ్రులు వెంకట లక్ష్మమ్మ, నూకల ఈశ్వరయ్య గుప్తా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో యాస్టర్ ఆర్వీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెడికల్ క్యాంపును రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము హాజరవుతారని తెలిపారు. వైద్య శిబిరంలో గుండెకు సంబంధించి, నరములకు, ఎముకలకు, సాధారణ, ఆరోగ్య సమస్యలు, స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు, కంటి సంబంధిత వ్యాధులు, ఈఎన్‌టీ సమస్యలు సంబంధించి, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ శ్రీనివాస్ లీడ్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్ కె.ఆర్ శ్యాంసుందర్, స్పైన్ సర్జన్ కన్సల్టెంట్ న్యూరో సర్జరీ డాక్టర్ యాదూ కె.లోక్ నాథ్‌ల 32 మంది వైద్య బృందం హాజరవుతారు అన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు జయం సుధాకర్, నందగోపాల్, తిరుపాల్, సుకుమార్ గుప్తా, మణికంఠ, కార్తీక్, రాధాకృష్ణ, విజయ్ కుమార్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-నల్లచెరువు: రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నేటి నుండి ఓ వారం రోజులు పాటు మండల పరిధిలోని అన్నీ గ్రామాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతినీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రగతి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుందని కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిదులు.నాయకులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని ఎంపిడిఓ శకుంతల ఒక ప్రకటనలో తెలిపారు.

కార్మికులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుట్టపర్తి: కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి సత్యమ్మ సర్కిల్లో సత్యసాయిబాబా తాగునీటి కార్మికుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో 1100 గ్రామాలకు సుమారు 16.22 లక్షల మంది జనాభా కు సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేసే కార్మికులకు వేతనాల కింద ప్రభుత్వం స్పందించి రూ.30 కోట్లు రూపాయలను మంజూరు చేయడంపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సత్యసాయి కార్మికుల కు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని అనంతపురం జెడ్పీ సీఈఓ సి.ఓబులమ్మ అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యా సంస్థలు, జన సమూహ ప్రాంతాల్లో స్వచ్ఛత ర్యాలి నిర్వహించారు. యువతీ యువకులు ప్రజలకు గ్రామాలు పరిశుభ్రంగా లేకపోవటానికి కారణాలు, గ్రామాలు ఎలా శుభ్రముగా చేసుకోవాలి, పరిష్కార మార్గాలు తదితర వాటిపై చర్చా గోష్ఠి నిర్వహించి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ జె.సాల్మన్, ప్రసన్నాయపల్లి సర్పంచ్ శ్రీమతి వి.శశికళ, ఈఓఆర్‌డి నరసింహారెడ్డి, డీపీఆర్పీ ఆర్పీ ఎస్.మాధవి, పంచాయతీ కార్యదర్శులు కల్పన, మల్లికార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మన పర్యావరణం మన చేతుల్లోనే

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు, గురువారం మనపర్యావరణం- మనచేతుల్లోనే అనే అంశంపై పట్టణంలోని నాలుగు కళాశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా పెనుకొండ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ పర్యావరణం సమతుల్యతను కాపాడుటలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థులు పర్యావరణం పట్ల అవగాహన పెంచుకొని, భవిష్యత్తు తరాలకు అందించ వలసిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జయప్ప మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సైన్స్ ప్రచార కార్యక్రమాలతో పాటు, పర్యావరణం పరిరక్షణ కోసం ఇటు వంటి కార్యక్రమాలు చేస్తునందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి ముఖ్య అధితి పాల్గొన్న ప్రముఖులు మూమెంటోలు, ప్రశంసా పత్రాలు అందచేసారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతుల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. కొత్త చెరువు లోనీ వ్యవసాయ కార్యాలయం వద్ద గురువారం మండల వ్యవసాయ అధికారి నటరాజ్ అధ్యక్షతన నిర్వహించిన 90 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 10 కేజీల ఉలవల కిట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. కొత్త చెరువు మండలంలో 750 క్వింటాళ్ల ఉలవలు 90 శాతం రాయితీతో మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ విత్తనాలు 7500 ఎకరాల్లో 3500 మంది రైతులకు వీటిని అందించనున్నట్లు తెలిపారు. ఒకొక్క రైతుకు ఎకరాకు 10 కేజీల వరకు ఉలవలు మంజూరు చేస్తామని అన్నారు. చిన్న, సన్న కారు రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను అందిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ స్వయం ప్రభ, తహశీల్దార్, నాగరాజు, ఎంపిడిఓ బారాన్ సాహెబ్, ఏవో నటరాజు,టీడీపీ నాయకులు ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్లు రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, జన సేన నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్లు రాకుండా అడ్డుకోవడం తగదు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రానికి మెడికల్ సీట్లు రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుకోవడం తగదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. గురువారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యార్థుల వైద్య విద్య కలలను సీఎం చంద్రబాబు చిద్రం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్కు కట్టబెట్టే కుట్రకు తెర తీశారని తెలిపారు. అందులో భాగంగానే ఐదు ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ నుంచి అనుమతులు రాకుండా తాజాగా అడ్డుపడిందని ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ కొత్త మెడికల్ కళాశాలలు ప్రారంభమైతే తమకు వైద్య విద్య చదివే అవకాశం లభిస్తుందని కోటి ఆశలు పెట్టుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్నారు. దీంతో ఈ ఒక్క ఏడాదే ఏకంగా 700 ఎంబీబీఎస్ సీట్లను రాష్ట్రం కోల్పోయిందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనట్లుగా ఎన్ఎంసీ సీట్లు ఇస్తామన్నప్పటికీ మాకు వద్దని రాష్ట్ర ప్రభుత్వమే లేఖ రాసిన దుస్థితి చంద్రబాబు పాలనలో ఏపీలో నెలకొన్నది అని తెలిపారు. గత ప్రభుత్వం తలపెట్టిన 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ మోడల్లో ప్రైవేట్కు కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం తగదు అన్నారు. ప్రభుత్వ రంగంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటైతే మన విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఉన్నాయన్నారు.

లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

విశాలాంధ్ర-అనంతపురం: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి సూచించారు. జిల్లాలో ఉన్న అన్నిస్థాయిల అల్ట్రా సౌండ్ స్కాన్ సెంటర్‌ల గైనకాలజిస్టులు, రేడియాల జిస్టులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రి వారికి, జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ, జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రయిడ్ అథారిటీ, డివిజనల్ సాయి మల్టీ మెంబర్ అఫ్ ఆపరేటర్ అథారిటీ అడ్వైజ్ కమిటీ మెంబర్స్ అనంతపురం, గుంతకల్ - కళ్యాణదుర్గం వారికి జిల్లాలోని ఆరోగ్య విద్యా బోధకులకు అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్ నందు పీసీ, పీఎన్‌డీటీ చట్టం అమలు పై అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓరియంటేషన్ ద్వారా నిర్వహించారు. జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి మాట్లాడుతూ ఏ స్కాన్ సెంటర్ డాక్టర్ కూడ గర్భిణీ స్త్రీ స్కానింగ్ కు వచ్చినప్పుడు లింగ నిర్ధారణ చేయ కూడదని, చట్టం ప్రకారం నడుచుకోవాలన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లో స్కాన్ చేసిన వివరాలు అన్నింటిని కచ్చితంగా ప్రతిరోజు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. మూడు నెలల ముందుగానే రెన్యువల్ ప్రాసెస్ చేయించుకోవాలన్నారు. జిల్లా కోఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ ఆఫీసర్ డాక్టర్ పాల్ రవికుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పులు జరిగినవి అన్ని మున్సిపాలిటీ వారికి తప్పకుండా తెలియజేయాలని చెప్పారు. మమ్మద్ రఫీ మాట్లాడుతూ హెచ్ఎంఐఎస్ ఆన్లైన్లో రిపోర్టు తప్పకుండా ప్రతి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుజాత, డాక్టర్ యుగంధర్, డాక్టర్ రవి శంకర్ డాక్టర్ నారాయణస్వామి, డీఎంవో ఓబులు, ఎస్ఓ మహమ్మద్ రఫీ, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, లీగల్ అడ్వైజర్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ గురువారం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివ రామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతి హై సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛతి హై కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా రాత్రి సమయాలలో దోమతెరలు కట్టుకొని నిద్రించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే తప్పక పాటించాలన్నారు.